# వన్ మినిట్



దీపావళి కథల పోటీలో
రూ 600 లు బహుమతి పొందిన కథ

బైటి పిస్తు గదిలోంచి ఫైలు తెచ్చి రామారావు టేబులు మీద పెడుతూ -

"శేఖరం బాబుగారు మిమ్మల్ని పిలుస్తున్నారు !" చెప్పాడు ఆ ఆఫీసు ప్యూన్ పోలయ్య

తాను తెచ్చిన వర్తమానాన్ని రామారావుగారు విన్నారా లేదా? అన్నది తన కనవసరం అన్నట్లు ఆయన మాట కోసం వేచి చూడకుండానే వెళ్లిపోయాడు పోలయ్య

పోలయ్య అన్నమాటలు విన్నా మాటాడే స్థితిలో లేడు యూడీసీ రామారావు. ఏదో ఫైలు చూస్తున్నాడు. ఫైలు పేజీ తిరగేస్తూ తలెత్తి చూసాడు అతనికి జవాబు చెప్పాలని ... పోలయ్య కన్పించలేదు మరో అపరిచిత వ్యక్తి కనిపించారు. ఆయన వైపు ఎగాదిగా చూసాడు. వయస్సు యాభై దాటివుంటాయ్ తెల్లని పంచ ధరించారు చొక్కాపై కోటు వేసుకొన్నారు. ఆ కోటు వయస్సు సులువుగా రెండు పుష్కరాలుండొచ్చు అక్కడక్కడ కుట్లున్నాయ్ లోపలి చొక్కా కూడా బాగా చిరిగిందే అయివుండొచ్చు. దైన్యంగా తన వైపే చూస్తున్నాడు.

"నమస్కారం రామారావు బాబూ !" అన్నారు చేతులు జోడించి వినయంగా.

తిరిగి నమస్కారం చేస్తూ 'అలా కూర్చోండి!" అంటూ ప్రక్కనేవున్న కుర్చీని చూపించాడు రామారావు.

"తమరు పెద్దవారు ! తండ్రి లాంటి వారు ! మా లాంటి కుర్రాళ్ళకి నమస్కారం పెట్టడం నా కిష్టం వుండదు!" అన్నాడు.

రామారావు మాటలకి ఏమనాలో తెలీక తికమక పడుతూంటే మరలా రామారావే అన్నాడు

"నేనీమధ్యనే ట్రాన్సఫరయి యిక్కడకు వచ్చా! మిమ్మల్ని చూడ్డం యిదే!"

"చిత్తం! నన్ను రామనాథం అంటారండి! కాకినాడ సబ్‌డివిజన్‌లో యూడీసీని" చెప్పారు నమ్రతగా.

"రామనాథంగారంటే మీరేనా సార్ !

మీ పేరు చాలాసార్లు విన్నా! మీరంటే మా ఆఫీసులో అందరికీ మంచి ఒపీనియన్ వుంది !''

ఆ కాంప్లిమెంట్సుకు ఆయన ముఖం వికసించింది

''ఏదో నామీద అభిమానంకొద్దీ అలా అనుకొంటారు! మనం జీతం పుచ్చుకొన్నందుకు పని చేయాలిగా !'' అనేసారు తేలిగ్గా.

''మీకు లీవ్ సేంక్షన్ అయినట్టు ఆర్డర్సు పంపాం! ఇంకా రిలీవ్ అవలేదా సార్ ?''

''రిలీవ్ అయ్యాను బాబూ! మా అమ్మాయి పెళ్ళికని శలవు పెట్టా! పి.ఎఫ్. విత్‌డ్రాయలుకు కూడా అప్లయ్ చేసా! మూడు వారాలయింది. ఎల్లుండికల్లా మిగతా కట్నం పెళ్ళివారికివ్వాలి! తమరెలాగయినా శాంక్షన్ అయేలా చూడాలి! లేకపోతే అభాసుపాలవుతా! నాకీ సహాయం చేయాలి !''

తాను వచ్చిన పనిని సవినయంగా మనవి చేసుకొన్నారు రామనాథంగారు... ఆయనలో ఆందోళనద్యోతక మవుతోంది

''ష్యూర్ ష్యూర్! ఆఫీసర్‌గారు ఈ మధ్య కాంపుల్లో వుండటంవల్ల ఆలస్యం అయింది. మీ లోను శాంక్షన్ అయింది !'' చెప్పాడు రామారావు కుర్చీలో సర్దుకొని కూర్చుంటూ.

రామనాథంగారి మొహంలో మతాబాలు వెలిగాయ్...మహదానందం పొంది లేచి నిలబడ్డారు.

''చాలా థాంక్సు సార్! శాంక్షన్ డిస్పాచ్ అయిపోయిందా సార్ !'' అడిగారు.

''నోనో! కూర్చోండి! ఇప్పుడే మీ శాంక్షన్ టైప్ అయి వచ్చింది. వెరిఫై చేసి ఆఫీసరుగారికి పంపిస్తా సంతకానికి !'' అంటూ ఫెయిర్‌కాపీ పేడ్ విప్పాడు.

టైప్డ్ కాపీలను బయటకు తీసి పెన్ కాపీతో వెరిఫై చేస్తూంటే ఉప్పెన్లావచ్చి పడ్డాడు డిస్పాచింగ్ క్లార్క్ శేఖరం!

''వాట్ మాన్ యింతాలస్యం? పోలయ్య చేత కబురు పంపా చెప్పలేదా?'' వస్తూనే అడిగాడు.

రామారావు పలక్క పోవడంతో చీకాకు పడ్డాడు.

''ఏమిటోయ్ అంత దీక్షగా చదువుతున్నావ్? డిసిప్లినరీ ప్రొసీడింగ్సా ?'' అడిగాడు ఆలస్యానికి అసహనంగా.

''రెండు నిమిషాలాగవోయ్! వస్తా!'' చెప్పాడు రామారావు స్పెల్లింగ్‌ను కరక్టు చేస్తూ

''మన టైపిస్టు టైపు చేస్తే పేరాకి పాతిక తప్పులుంటాయి! తర్వాత తాపీగా చూసుకోవచ్చు! గెటప్ మాన్! లెటజ్ హావ్ కాఫీ!'' తొందర చేసాడు

''వీరు రామనాథంగారు మన....'' ఏదో చెప్పబోతూంటే సగంలోనే అందుకొన్నాడు శేఖరం.

''నాకు తెలీక పోడం ఏమిటోయ్!'' అన్నాడు రామనాథంగారి నమస్కారాన్ని పుదాసీనంగా అందుకొంటూ

''వీరు పి. ఎఫ్ లోనుకి అప్లయ్ చేసారు! శాంక్షన్ కాపీ వెరిఫై చేస్తున్నా! ఒన్‌మినిట్ ఆగవోయ్ !''

''ఆఁ ఆఁ! ఈ లోన్లూ అడ్వాన్సులూ ఎప్పుడూ వుండేవే! నైన్టీ పర్సెంట్ బోగస్! కాఫీ తాగొచ్చిన తర్వాత చూడొచ్చు! రావోయ్! నాకు నాలుగు ట్రేలు డిస్పాచ్ కోసం ఎదురు చూస్తున్నాయ్!''

''నాది బోగస్ కాదు బాబూ! మా అమ్మాయి పెళ్ళి పదిరోజులుంది!'' ఆర్ద్రంగా అన్నారు రామనాథంగారు.

''ఓహో! మీది బోగస్ అని నేననడం లేదండీ! ఎక్కడో టెన్ పర్సెంట్ మీలాంటి నిజమయిన కేసులుంటాయ్! కాదన్ను! మీరేమీ అనుకోకుండా వుంటే ఒన్ మినిట్‌లో కాఫీ తాగి వచ్చేస్తాం!'' అని ఆయన పర్మిషన్ తీసుకొన్నట్లుగా భావించి,

''రావోయ్! కాఫీ పడకుండా ఒక్క నిమిషం కూడా వుండలేను!'' తొందర చేస్తాడు శేఖరం.

రామారావు ఏమీ మాట్లాడలేక మౌనంగా వుండి పోయాడు.


''వెళ్ళండి బాబూ! ఆయనంత ఆత్రుత పడుతున్నారు! నా లోను ఎలాగూ శాంక్షన్ అయింది కదా! వెంటనే వచ్చేయండి! లాస్టు బస్‌లో యింటికిపోతా !''

ఇరకాటంగావున్నా అనక తప్పింది కాదు రామనాథంగారికి సభ్యతకోసం ''వెంటనే వచ్చేస్తాం! ఎక్స్యూజ్‌మీ! రాగానే ఆఫీసరుగారి చేత సంతకం చేయించి యిస్తా! రేపు కాష్ చేసుకోవచ్చు!'' అంటూ లేచాడు రామారావు అయిష్టంగానే

ఆఫీసునుంచి బయట పడగానే విసుక్కున్నాడు రామారావు.

''ఏవిటోయ్ నీ కాఫీ గొడవ? లంచవరులో తాగావా? తర్వాత పాపారావు మూడున్నరికి పార్టీ యిచ్చాడా? ఇప్పుడు నాలుగున్నరయింది! అప్పుడే మళ్ళా కాఫీయా ?''

''మీకేవిటోయ్ గబగబా నాలుగు ముక్కలు రాసేసి నా మొహాన పడేస్తారు! ఆఫీసంతటికీ నేనొక్కడినే డిస్పాచర్ని. నాలుగు ట్రేలు ఫుల్‌స్వింగ్ పడివున్నాయ్! అవన్నీ కదలాలంటే నా మెదడు పని



డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్



వైద్య విద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం వలనూ: బల
హీనత, అంగము చిన్నదగుట,
శీఘ్రస్ఖలనము, అస్వప్నము,
సుఖరోగములకు, ఫోన్ సెక్స్
వ్యాధులకు శాస్త్రీయ చికిత్స,
పోస్టుద్వారాకూడా చికిత్స గలదు.

**రా వూ స్ క్లి ని క్**

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.



ఉచితం ! ఉచితం !!

**కలం - స్నేహం**

వివిన్న ప్రాంతాలనుండి మిత్రుల [స్త్రీ—పురుషుల] ను పొంది సహకారములు, ఆనందము పొందవచ్చును. సభ్యత్వంతో నవలలు ఉచితముగా ఇవ్వబడును.
వివరములకు 25 పై. స్టాంపు పంపండి.
దేశ సేవ కలం — స్నేహితుల సంఘం,
మగటపల్లి—533248, తూ. గో. జిల్లా.


# వ న్ మి ని ట్

చేయాలి! లేకపోతే ఒక వూరివి ఒక వూరికి పోతాయ్! అప్పుడు చివాట్లు!''

''ఆఫీసు టైంలో యిలా బయటకు వచ్చి టైంవేస్టు చేయడం నాకు నచ్చదు!'' ఖచ్చితంగా చెప్పాడు రామారావు ఎదురుగా వస్తూన్న రిక్షాను తప్పుకొంటూ.

''అంటే నేను పని యెగ్గొడ్తున్నాననా నీ వుద్దేశం?'' కోపించాడు శేఖరం

''అహాఁ! వూరికినే అన్నా! నాకూ కాఫీ తాగాలనే వుంది! కాకపోతే చేతిలో పని ఆపుచేసి వచ్చినందుకు అలా అంటున్నా!'' సర్దుకున్నాడు స్నేహితుణ్ణి ప్రసన్నం చేసుకొందుకు.

ఇద్దరూ హోటల్లో దూరారు. ఎక్కడా కుర్చీలు ఖాళీగా లేవు

''హోటలు రేట్సు పెరిగిపోయాయంటూ అందరూ గోలచేస్తూ వుంటారు! ఒక్క సీటు కూడా ఖాళీ వుండదు!'' విసుక్కొన్నాడు శేఖరం.

ఎవరో యిద్దరు మిత్రులు కాఫీలు తాగుతుంటే వారి పీకల మీద నిలబడ్డారు కుర్చీలకోసం.

''నాలుగూనలభై! అంటే మనం బయలుదేరి పదినిముషాలయిందన్నమాట!'' అన్నాడు రామారావు కుర్చీలో కుర్చుంటూ.

''ఎంతసేపోయ్! ఒన్ మినిట్!'' అంటూ సర్వరు దగ్గరకిపోయి వన్ బై టూ కాఫీ ఆర్డరిచ్చి తిరిగివచ్చికూర్చీలోకూర్చున్నాడుశేఖరం.

'ఈ సర్వరు మనల్ని చూడ్డానికి అయిదు నిమిషాలు. చూసాక ఏంకావాలని అడగడానికి మరో అయిదునిముషాలు తేడానికి మరో పది నిముషాలు! అందుకే వెళ్ళి చెప్పివచ్చా! లాంఛనం కోసం చూస్తే టైం వేస్ట్! ఏమంటావ్?'

రామారావు మాట్లాడలేదు. అయిదునిముషాల తర్వాత అనుకున్నట్టుగానే సర్వర్ వచ్చి ''ఏం కావాలిసార్?''అని అడిగాడు. నిర్ఘాంతపోయారు మిత్రులిద్దరూ.

''బాబూ! సర్వారావూ! ఇప్పుడే కదయ్యా దోశల పెనందగ్గరికొచ్చి మరీ మనవి చేసుకొన్నా! ఒన్ బై టూ కాఫీ అని'' అంటూ తల పట్టుకొన్నాడు శేఖరం.


చిన్నగా నవ్వుకొన్నాడు రామారావు.


నెలకు రు 500 సంపాదించండి

ఫొటోగ్రఫీ టీచర్ రు. 5, ఎలక్ట్రిక్ గైడు రు. 10, వివాహజీవితం 100 బొమ్మలతో రు. 6, టైలరింగు మరియు కటింగు రు. 6, డ్రాయింగ్ & పెయింటింగు రు. 8, పెటిలెట్ సెక్సు గైడు 88 బొమ్మలతో రు. 8, 350 ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8, ట్రాన్సిస్టర్ రేడియో గైడు రు. 5, హిందీ స్వబోధిని రు 5, సబ్బు తయారీ రు. 5, అన్నెక్కటి పోస్టేజి రు 1—50


**ILFA BOOK DEPOT**
25 Aligarh






అనేక యోగ్యతా పత్రములు పొందిన దివ్యౌషధం!





"చూడు మిష్టర్! అర్జెంటుగా వెళ్ళాలి! తొందరగా తెచ్చిపెట్టు!" చెప్పాడు రామారావు.

"ఒన్ మినిట్ సార్!" అంటూ పక్క టేబుల్ దగ్గరకి పోయాడు.

ఆ మిత్రులిద్దరూ ఒకరి మొహాలొకరు చూసుకొన్నారు

"ఏవిటోయ్! వీడూ ఒన్ మినిట్ అంటున్నాడు! నిజంగా ఒన్ మినిట్‌లోనే తెచ్చేస్తాడేవిటి?" అంటూ నవ్వేసాడు రామారావు. మరుక్షణంలోనే కాఫీ తెచ్చి టేబిలుమీద వుంచాడు సర్వర్.

"నిజంగా ఒన్ మినిట్‌లోనే తెచ్చావే?" ఆశ్చర్యంగా అడిగాడు శేఖరం.

"మా హోటలు అంతే సార్! ఒన్ మినిట్ అంటే ఒన్ మినిట్! అరసెకండు లేదు! లేకపోతే పాసింజర్లు చాలా యిబ్బంది పడిపోతారు! ఒక్క నిమిషం ఆలస్యం అయితే ఒక్కొక్కప్పుడు కొన్ని రోజులూ నెలలూ వెయిట్ చెయ్యాల్సి వస్తుంది! ఎంతోమంది బస్సులు తప్పిపోతారు. ట్రైన్సు మిస్సవుతారు! ఇంటర్వ్యూలు పోతాయ్! ఒక్కొక్కప్పుడు వుద్యోగాలూ వూడతాయ్! మమ్మల్ని తిట్టుకొంటారుసార్! అందుకే టైమ్ ఈజ్ టైమ్!"

నవ్వుతూ చిన్న వుపన్యాసంలాంటిది యిచ్చాడు సర్వర్.

"హారి పిడుగా! మాకంటే నీవే నయం!" పైకే అనేసాడు శేఖరం వాడిచ్చే బిల్లు అందుకొంటూ.

కాఫీ తాగుతూ మాటలు మొదలు పెట్టాడు శేఖరం.

"చూడు బ్రదర్! ఈ "ఒన్ మినిట్" అన్నది ఒక కేవలం వూత పదం లాంటిదే. అవతలివాణ్ణి ఆపొట్టుకొందుకి వాడే మాట మాత్రవేఁ! మొన్న ఏమయిందనుకొన్నావ్! నేను మా మామయ్యా కల్సి, మామయ్య పనిమీద వో మినిష్టర్‌గారింటికి వెళ్ళాం. ఆయన సాదరంగా ఆహ్వానించి వో గదిలోకి తీసుకెళ్ళారు. సోఫాలు చూపించి కూర్చోమన్నారు. ఆయనకూడా మా కెదురుగా మరో సోఫాలో ఆశీనులయ్యారు. కుశల ప్రశ్నలయ్యాయ్! అంతలో మరొక జట్టు ముగ్గురు వచ్చారు మినిష్టరుగార్ని చూడ్డానికి. "ఒన్ మినిట్ ప్లీజ్!" అని మాతో చెప్పి వాళ్ళకెదురువెళ్ళి మరొక గదిలోకి తీసుకువెళ్ళారు. గంటన్నర పోయాక తిరిగివస్తూ.

"క్షమించాలి ఆలశ్యం అయితే!" అన్నారు ఆ చిదానందమూర్తి. మమ్మల్ని మర్చిపోయారేమో అని భయపడుతున్న మేము "పోనీలే తిరిగివచ్చారు!" అని సంతోష పడ్డాం ...

"అబ్బే! ఆలశ్యం ఏవీ లేదండి!" అనేసాడు మామామయ్య కార్యశూరుడుకాబట్టి.


# అందరినీ అలరించే
# క్వాలిటీవారి వెరైటీ నవలలు

## యద్దనపూడి సులోచనారాణి

| | |
|---|---|
| ప్రేమలేఖలు | 12—00 |
| పార్థు | 10—00 |
| కీర్తికిరీటాలు | 12—50 |

## కప్పగంతుల మురళీకృష్ణ

| | |
|---|---|
| యుగధర్మం | 9—00 |
| వెలుతురు పిట్ట | 7—50 |
| నిరుద్యోగి | 7—50 |
| మారే లోకం | 6—50 |
| పడగలెత్తిన కాలం | 6—00 |

## కప్పగంతుల మల్లికార్జునరావు

| | |
|---|---|
| పొగమేడలు | 6—00 |

## వింజమూరి లక్ష్మి

| | |
|---|---|
| కళ్యాణ ఘడియ | 7—50 |

## ఎ. శ్యామలారాణి

| | |
|---|---|
| గాలివాన | 6—00 |

## కావిలిపాటి విజయలక్ష్మి

| | |
|---|---|
| చక్రవాకి | 9—00 |
| తృప్తి | 7—00 |
| గెలుపు | 6—00 |
| రాము | 6—50 |

## తుర్లపాటి రాజేశ్వరి

| | |
|---|---|
| శశికళ | 6—00 |
| దీపం వెలిగింది | 6—00 |

## వి. వి. ఎస్. అచ్యుతవల్లి

| | |
|---|---|
| కానుక | 9—00 |
| కోరిక | 7—50 |

## కాకాని కమల

| | |
|---|---|
| మంచుతెరలు | 6—00 |

## గోవిందరాజు సీతాదేవి

| | |
|---|---|
| సన్యాసం | 6—00 |
| తాతయ్య గరల్ ఫ్రెండ్ | 6—00 |

## శ్రీధర

| | |
|---|---|
| రూపం శాపం | 7—50 |

## ప్రతి స్త్రీ తన ఆభరణాలుగా చూచుకోవలసినవి

## మాలతీ చందూర్ రచనలు

| | |
|---|---|
| వంటలు పిండివంటలు | 16—00 |
| మహిళలకు మధురజీవనం | 5—00 |
| అందాలు అలంకారాలు | 6—00 |

## యం. జయలక్ష్మి

| | |
|---|---|
| వంటలు—వార్పులు<br>మాంసాహార—శాకాహారపు వంటలు | 6—00 |

ఈ లైబ్రరీలో ఏ మూడు పుస్తకాలకు **M. O.** పంపినా పోస్టేజి ఉచితం.

వి. పి. పద్ధతి లేదు, మీకు ఒకటి, రెండు పుస్తకాలు కావాలంటే వాటిధర **M. O.** పంపండి. పోస్టేజికి వి. పి. పంపుతాం.

**క్వాలిటీ పబ్లిషర్స్**

రామమందిరం వీధి • విజయవాడ 2

అని కాళీగ్లాసుని టేబిలు మీద వుంచి మరలా చెప్పడం మొదలు పెట్టాడు శేఖరం.

"అంతవరకూ యెందుకు? నిన్నటికి నిన్న ఏమయిందనుకొంటావ్! మన స్టెనో కూతురికి వ్వంగా వుంటే డాక్టరు దగ్గరికి వెళ్లాం! ఆయన థర్మామీటర్ను అమ్మాయి నోట్లో పెట్టారు. అంతలో పక్కగదిలో వున్న ఫోను మ్రోగింది. ఆన్సరు చేయడాని కని లేచి "ఒన్ మినిట్ ప్లీజ్!" అన్నారు. గదిలోకి పోయి ఫోను ఆన్సరు చేసారు ఆ వెళ్లడం వెళ్లడం ఎంతకు తిరిగి రాలేదు! థర్మామీటరు అమ్మాయి నోట్లోనే వుండి పోయింది! ఎంక్వయిరీ చేయగా తేలిందేవి టంటే ఎవరో ఎమ్మెల్లే గారికి తలనొప్పిగా వున్నట్లు అనుమానంగా వుందిట! వెంటనే వచ్చి చూడమని ఫోను చేసార్ట! ఆయన్ను చూడ్డానికి స్కూటరుమీద డాక్టరుగారు అలా గుననే వెళ్లిపోయార్ట గజేంద్ర మోక్షంలో శ్రీకృష్ణునిలా. ఆయన తిరిగి వచ్చేసరికి మూడు గంటలు పట్టింది. అప్పటికి ఆ అమ్మాయి జ్వరం కూడా తగ్గిపోయింది" అని చెప్పి నవ్వేశాడు శేఖరం. రామారావుకూ నవ్వొచ్చింది. వాచీ చూసుకొని "మనం ఆఫీసు వదిలి ముప్పై నిమిషాలయింది!" అన్నాడు.

స్నేహితుని వైఖరి చీకాకు కల్గించింది శేఖర్‌కి. "వాట్ మాన్! ఆ రామనాథం గోదావరిలో కాకపోతే క్రిష్ణాలో పోతాడు! మన పనిమీద నేమీ రాలేదుకదా!" అంటూ వీధి గుమ్మంలోకి చూసాడు అలవోకగా.

"కొంప అంటుకొన్నట్లుగా వచ్చేస్తున్నాడు రామనాథం!" అన్నాడు.


చటాలున లేచి నిలబడ్డాడు రామారావు.

"బాబూ! ఆఫీసరుగారు యింటికిపోయే ప్రయత్నంలో వున్నార్ట! తమరర్జంటుగా రావాలి" రొప్పుకొంటూ చెప్పారు రామనాథంగారు.

"మీరు వెళ్లండోయ్! బిల్లు చెల్లించి నేను తాపీగా వస్తాను!" లేచాడు శేఖరం.

హోటలు మెట్లు దిగుతూండగా ఎదురుగా ఆఫీసరుగారి జీపు దూసుకొనిపోయింది. ఆ జీపులోవున్న ఆఫీసరుగార్ని చూసి మాటా మంతీ లేకుండా నిలబడి పోయారు ఆ యిద్దరూ.

"ఇప్పుడు వెళ్లింది ఆఫీసరుగారి జీపులా




## ఒన్ మినిట్

వుంది!" వెనుకనే వెళ్ళిన శేఖరం అన్నాడు నొచ్చుకొంటూ.

"అవును బాబూ! కొంప మునిగిపోయింది! రేపు రెండో శనివారం! ఎల్లుండే ఆదివారం!"

బాపురుమన్నారు రామనాథంగారు. ఆయనకి కన్నీటిపర్యంతం అయింది. అపరాధిలా తల వొంచుకున్నాడు రామారావు. వారిని గమనించిన శేఖరమూ బాధపడ్డాడు.

"అయ్యా రామనాథం గారూ! ఏదో పొరపాటు జరిగిపోయింది! సోమవారంనాడు ఫస్టు బస్‌లోనే రండి!..." అని యింకా ఏదో చెప్పబోయాడు శేఖరం.

సగంలోనే అందుకొన్నారు రామనాథం గారు.

"ఈరోజు ఫస్టు బస్‌లోనే రావాలని యింటి దగ్గర బయలుదేరా! బజారులో ఒక మిత్రుడు బాలాఖానీకి తగులుకొన్నాడు. ఒక్క నిమిషంలో బస్ తప్పిపోయింది. రెండో బస్‌లో వస్తే రెండు గంటలు ఆలస్యంగా!"

"ఒన్ మినిట్‌లో తప్పి పోయారన్న మాట!" ఆలోచిస్తూ అనేసాడు శేఖరం.

"క్షమించండి రామనాథంగారూ! సోమవారం పది గంటలకల్లా దయచేయండి! మీకు కుదరకపోతే మీ అబ్బాయిల నెవరి నయ్యా పంపండి! ఆఫీసరుగారిచేత సంతకం చేయించి శాంక్షన్ రెడీగా వుంచుతా! ఆ రోజే మీరు కాష్ చేసుకోవచ్చు! అయాం ఎక్స్‌ట్రీమ్లీ సారీ!"

క్షమాపణ అర్థించాడు రామారావు.

"సోమవారం తప్పకుండా పనయేలా చూడండి బాబూ! మంగళవారం రెండు వేలు పట్టుకెళ్లి మగపెళ్లివారి కీయాలి! లేకపోతే నా పరువు పోతుంది!"

బతిమాలారు రామనాథంగారు.

"ష్యూర్! ష్యూర్ తప్పకుండా!"

అభయం యిచ్చాడు శేఖరం.

* * *

ఆఫీసు మెట్లెక్కుతూన్న రామారావు కెదురుగా వెళ్లి.

"గురూ! కొంప మునిగింది! ఆఫీసరు గారు హైదరాబాద్ కాంపు వెళ్లారు. నాలుగు రోజులుదాకా తిరిగి రారుట!"

దుర్వార్త అందచేసాడు శేఖరం.

నవనాడులూ క్రుంగిపోయిన రామారావు భారంగా అడుగులో అడుగు వేసుకొంటూ తన సీటులో చతికిలబడ్డాడు. వెనుకనే వెళ్లాడు శేఖరం.

"రామనాథంగారికేమని చెప్పడం?" మిత్రుని కళ్లలోకి చూస్తూ నిస్పృహగా అడిగాడు రామారావు.

"అదిగో! రామనాథంగారొస్తున్నారు! నీవేమీ మాట్లాడకోయ్! ఆయనతో నేనే చెబుతా!" అని ధైర్యం చెప్పి రామనాథం గారికి ఎదురుగా వెళ్లి నమస్కారం చేసాడు శేఖరం.


"ఈ వేళ ఫస్టు బస్‌లోనే వచ్చినట్లున్నారే!" పలకరించాడు.

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17.




74 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన
నారసింహాలేహ్యం
రిజిష్టర్డు ట్రేడ్ మార్కు
అన్ని రకములైన (ముఖ్యముగా షుగరువ్యాధుల) బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కలిగించు వాజీకరము.
1 డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము
పి. శి. ఏ. అండ్ కో.,
పెండేపి 523273 | ప్రకాశం జిల్లా |
క్యాటలాగు ఉచితము : కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.










## వన్ మినిట్

"అవును బాబూ! మున్నవయిందిగా ప్రాయశ్చిత్తం!" అంటూ రామారావును సమీపించారు.

మౌనంగా నమస్కారంచేసి కుర్చీ చూపించాడు రామారావు.

"ఏమిటో! రామారావుగారివేం అదోలా వున్నారు!" డబ్బు అందుతుందన్న హుషారులో పలకరించారు కుర్చీలో కూర్చుంటూ.

"ఏమీ లేదండి! ఒల నొప్పిగా వుంది!" జవాబిచ్చాడు — శేఖరం తనూ ఓ కుర్చీలో ఎదురుగా కూర్చుంటూ.

"నా పని అయిపోయినట్టేనా బాబూ!" ఆతృతగా అడిగారు.

రామారావు సమాధానంచెప్పకపోవడంతో కంగారు పడ్డారు. శేఖరం మొహంలోకి చూసారు.

"మీ అమ్మాయి పెళ్ళి యెప్పుడన్నారు?" అడిగాడు శేఖర్ ఆయన ప్రశ్నకు జవాబు చెప్పకుండా.

"పదిరోజులుంది బాబు! ఇరవై రెండో తారీఖున పెళ్ళి!" చెప్పారు జారిపోతున్న కళ్ళజోడును ఎగదోసుకొంటూ.

"అయితే నాలుగైదు రోజుల్లో అందితే చాలదంటారా?" — అడిగాడు శేఖరం.

"లేదు బాబూ! రేపు మిగతా డబ్బు యిస్తానని నిన్ననే చెప్పివచ్చా! లేకపోతే నా పరువు పోతుంది! నా పిల్ల బతుకు పోతుంది!" అబోదిబోమన్నారు.

"ఆఫీసరుగారు హైదరాబాద్ క్యాంప్ వెళ్ళారు! నాలుగు రోజులుదాకా తిరిగి రారు!" నాన్చుతూ చెప్పాడు శేఖరం దోషిలా తన దృష్టిని ప్రక్కకు మరల్చుకొని.

"నా కొంప నిలువునా కూలిపోయింది రామారావుగారూ!" గుండె బాదుకున్నారు.

మౌనంగా వుండిపోయాడు రామారావు.

పటాలున కుర్చీలోంచి లేచాడు శేఖరం. అతనివైపు చూసారిద్దరూ.

"రామనాథంగారూ! దీని కంతటికీ కారకుణ్ణి నేను! మీరు అప్రతిష్ఠపాలు కాకుండా చూసే బాధ్యత నాది!" అన్నాడు దృఢంగా.

ఆశగా చూసారిద్దరూ ఏమి చెబుతాడో అని.

"మీకిప్పుడు అర్జంటుగా ఎంతకావాలి?"

"రెండు వేలు కావాలి బాబూ! మిగతా సొమ్ము నాలుగు రోజుల తర్వాత అందినా పర్వాలేదు!" లేచి నిలబడి ఆర్ద్రంగా సమాధానం యిచ్చారు.

"లోన్ ఎంత శాంక్షన్ అయిందోయ్?" మెల్లగా అడిగాడు శేఖరం.

"ఐదు వేలు!" చెప్పాడు రామారావు.

"ఆల్‌రైట్! నాతో రండి! ప్రస్తుతానికి మీ అర్జంటుగా కావల్సిన రెండువేలూ బ్యాంకునుంచి డ్రాచేసి యిస్తా! మీ లోను కాష్ అవగానే నా డబ్బు నాకిచ్చెయండి! జరిగిన పొరపాటుకి చాలా విచారిస్తున్నా! మీరు నన్ను మనసారా క్షమించాలి!"

శేఖరం మాటలకి ఆశ్చర్యపోయాడు రామారావు! శేఖరంలో భగవంతుని చూసారు రామనాథంగారు.

"బాబూ! మీ పొరపాటు కాదు! ఇదంతా నా దురదృష్టం! అయినా శేఖరం బాబు ఆదుకొంటున్నారు! మీరేమీ చింతించకండి!" ఓదార్చారు రామారావుని.

"రండిసార్! బ్యాంక్‌కి వెళ్దాం!" అంటూ రెండడుగులువేసి వెనక్కి తిరిగాడు శేఖరం.

"వన్ మినిట్‌లో వచ్చేస్తా బ్రదర్!" అన్నాడు స్నేహితునితో.

ముసిముసిగా నవ్వుకొన్నాడు రామారావు.